# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




నర్సాపూర్ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**పిల్లుట్ల కాల్వ పూర్తయితే.. కాళేశ్వరం నీళ్లు వస్తాయి..**

- సాగునీరు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండే..
- చెక్‌డ్యామ్‌లు కట్టొద్దని అప్పడు బ్యాన్ చేసింద్రు
- నేడు జీవనదుల్లా మంజీరా, హల్దీ వాగులు
- ఎండాకాలంలోనూ మత్తళ్లు దుంకుతున్న చెక్‌డ్యామ్‌లు

# నర్సాపూర్‌ను వజ్రపు తునక చేస్తా

**సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**మదన్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తాం**

- ఇద్దరు కలిసి నర్సాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తారు..
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

-లోపలి పేజీల్లో..



సభలో సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు ముచ్చట్లు..






గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజాఆశీర్వాద సభకు హాజరైన అశేష జనం

**'నర్సాపూర్ నియోజకవర్గంలో మీరంతా కష్టపడేటోళ్లు ఉన్నరు.** రైతులు మంచి పంటలు పండించేటోళ్లు ఉన్నరు. ఈ నియోజకవర్గాన్ని వజ్రపు తునకలెక్క తయారుజేస్తా. పిల్లుట్ల కాల్వ పూర్తయితే నేనే వచ్చి కొబ్బరికాయ కొట్టి, సాగునీళ్లు తెస్తా. ఆ బాధ్యతా నేనే తీసుకుంటా.. కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండె.. ఆనాడు మంజీరా, హల్దీ వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టొద్దు అని బ్యాన్ చేసింద్రు. మేము రెండు నదుల మీద 14 చెక్‌డ్యామ్‌లు కట్టినం. ఈ నదులు జీవ నదుల్లా ఉన్నాయి. హల్దీవాగులో కాళేశ్వరం నీళ్లు పోసి పంటల సమయంలో మత్తళ్లు దుంకిస్తున్నాం. దీంతో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి. ఆ రోజుల్లో కరెంట్ ఎట్లుండె.. బావుల వద్దకు రైతులు పోతే పాములు, తేళ్లు కరిసి కొంతమంది, కరెంట్ షాక్‌లతో మరికొంత మంది రైతులు చనిపోయింద్రు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నది. దీంతో రైతులకు కరెంట్ రంది తీరింది. రైతులకు సౌలత్ అయ్యింది'.. అని నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. - సిద్దిపేట, నవంబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్/నర్సాపూర్

## నర్సాపూర్.. గులాబీ అడ్డా

- సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- 9 ఏండ్ల కేసీఆర్ పాలనలో కరువు లేదు..కర్ఫ్యూ లేదు..
- సోనియాను బలిదేవత అన్న రేవంత్‌రెడ్డి...
- ధరణి వద్దన్నోన్ని బంగాళాఖాతంలో కలపాలి
- రైతుబంధు, పంట రుణమాఫీ ఇవ్వకుండా ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు

4

## సునీతారెడ్డిని గెలిపిద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

- మొదటి నుంచి సీఎం కేసీఆర్ శిష్యుడిని
- ఆయన ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తా..
- సీఎం తెలంగాణను అగ్రగామిగా నిలిపారు..
- నర్సాపూర్ సభలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

4

## బీఆర్‌ఎస్‌తోనే సస్యశ్యామలం



మాట్లాడుతున్న సునీతాలక్ష్మారెడ్డి

- అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- రైతాంగానికి 24గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ
- మంజీరా, హల్దీవాగులపై 14 చెక్‌డ్యామ్‌లు నిర్మించుకున్నాం
- నాపై నమ్మకంతో టికెట్ ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు
- సీఎం ప్రజా ఆశీర్వాద సభలో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

## మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

- మిమ్మల్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటా..
- ప్రతిపక్షాలను నమ్మితే బూడిదలో పోసిన పన్నీరే
- మైనంపల్లికి మెదక్ ప్రజలుఇప్పుడు గుర్తుకొచ్చారా
- అవగాహన లేకుండా మాట్లాడుతున్న రోహిత్
- రామాయంపేట కేసీఆర్ కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- పద్మాదేవేందర్‌రెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

12



రామాయంపేట ప్రచారంలో మాట్లాడుతున్న మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి